


2014 డిసెంబర్ 21

ఆత్మిక తల్లి అయిన బ్రహ్మా బాబా తో కళ్ళలో వెలుగైన పిల్లవాని యొక్క సంభాషణ

స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

నేను ఎవరు?

నేను బ్రహ్మా బాబా యొక్క కన్నులలో వెలుగును. నేను బాబా జీవితమునకు ప్రకాశమును. నాపై బ్రహ్మా బాబాకు తల్లిలా స్నేహం ఉంది. సూక్ష్మ వతనంలో బాబాతో మిలనం జరపడానికి, బాబా నన్ను విశేషంగా అహ్వానిస్తున్నారు.

నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

అమృత వేళ, తల్లి అయిన బ్రహ్మా బాబా నన్ను పిలిచి, అన్ని ఆత్మిక శక్తులతో నన్ను నింపుతున్నారు. బ్రహ్మా బాబా అన్ని శక్తులను మరియు అనుభూతులను ఎంతో ప్రేమతో ఆత్మనైన నాలో నింపుతున్నారు.

అత్మలో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

ఒక్క క్షణంలో నిరాకరీ లోకమునకు వెళ్ళు , రెండో క్షణంలో ఈ ఆకారి వతనమునకు రా . తరువాత సాకర ప్రపంచంలోకి వచ్చి నీయొక్క శ్రేష్ఠ బ్రాహ్మణ జీవితాన్ని అనుభవం చేసుకో. రోజంతటిలో ఇలా మూడు లోకాలకు వెళ్ళే డ్రిల్ చేస్తూ వుండాలి.

ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనం లో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా నేను వరదానాలను పొందుతున్నాను.

నీవు ఒక స్వరాజ్య అధికారి ఆత్మవు. నీ యొక్క ఖజానాలు ఎల్లప్పుడూ ఆత్మిక జ్ఞానంతో,గుణాలతో మరియు శక్తులతో నిండి ఉంటాయి. నీ ప్రతి శ్వాస ద్వారా, సంకల్పం ద్వారా, కర్మ ద్వారా ఈ ఖజనాలను పంచుతూ ఉంటావు. అందువలన నీవు అఖండ సుఖ- శాంతులు, సమృద్ధి తో కూడిన జీవితాన్ని పొందుతావు మరియు కొత్త ప్రపంచంలో రాజ్యాధికారిగా అవుతావు.

బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాత గా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాల తో బహుమతి రూపము లో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపం లో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. నేను మానసికంగా కాని, భౌతింగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించు కుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబా కి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.